ప్రజాశక్తి
సోమవారం 2 జూన్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

రీ సర్వేతో బాదుడే

- 20 నుంచి 100 శాతం పెరగనున్న ఆస్తి పన్ను
- అక్రమ నిర్మాణాల పేరుతో ఏటా పన్ను పోటు
- జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం గృహాలపైనా భారం

ప్రజాశక్తి-విజయవాడ

ఏడాదికేడాదికి పెరిగిపోతున్న ఆస్తి పన్నును మరింత భారీగా పెంచేందుకు విజయవాడలో రీ-సర్వే ప్రక్రియను రెవెన్యూ అధికారులు చేపట్టారు. వివిధ అంశాలకు సంబంధించి 16 రకాల సర్వేలు నగరంలో అధికారులు నిర్వహిస్తున్నారు. వీటన్నింటినీ ఆయా డివిజన్లకు నేతృత్వం వహిస్తున్న అధికారులు ప్రధానంగా పర్యవేక్షించాల్సి రావడం, రెవెన్యూ అధికారులకు కూడా ఈ సర్వేల్లో బాధ్యత ఉండటంతో రీ-సర్వే ప్రక్రియ మందకొడిగా నడుస్తుందని ఆయా సర్కిళ్లలోని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. అయితే గడిచిన ఐదేళ్ల కాలంలో ఆస్తి విలువ ఆధారిత ఆస్తి పన్ను విధానంలో వంద శాతం పన్నులు పెరిగాయి. దీనిలో భాగంగానే కూటమి ప్రభుత్వం గత ఏప్రిల్ మాసంలో మరో 15 శాతం పన్ను పెంచారు. ఇవి చాలవన్నట్లు... నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలున్నాయని, అక్రమ నిర్మాణాల పేరుతో 20 శాతం నుంచి 100 శాతం వరకు పెంచేసి, పన్నులు వసూలు చేయాలని రాష్ట్ర మునిసిపల్‌శాఖ రీ-సర్వే ప్రక్రియకు సంబంధించి మెమోను గత నెల 14వ తేదీన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ మెమోను ఆసరా చేసుకొని భారీ స్థాయిలో పన్ను రాబడే ధ్యేయంగా సంబంధిత రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే ప్రక్రియలో తలమునకలై ఉన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు

ఈ రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని మునిసిపల్‌శాఖ గడువు నిర్దేశించినా ఆ సమయం లోపు పూర్తి కావడం కష్టసాధ్యమేనని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. అయితే గడిచిన ఈ ఐదేళ్ల కాలంలో ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్న పన్నుల పెంపు, దాని వసూళ్లపై నగర ప్రజల నుంచి తీవ్రమైన (మిగతా 2లో)

నేడు తిరువూరు చైర్మన్ ఎన్నిక

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక సోమవారం జరగనుంది. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిణి, ఆర్డీఓ మాధురీ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభమవుతుంది. 12 గంటల వరకు కోరం సంఖ్యకు కావాల్సిన కౌన్సిలర్లు 11 మంది హాజరు కావాల్సి ఉంది. పది మంది హాజరైనా ఎన్నిక మరుసటి రోజుకు వాయిదా వేస్తారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లలో వైసిపికి 17, టిడిపికి ముగ్గురు ఉన్నారు. 15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ చైర్మన్‌ను చేసేందుకు వైసిపి అధినేత జగన్ ఆదేశాలతో జి.కస్తూరిబాయి చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేశారు. దీనితో గత నెల 19న నిర్వహించిన ఎన్నికకు టిడిపి నేతలు, కార్యకర్తలు వైసిపి కౌన్సిలర్లను వెళ్లనీయకుండా అడ్డుకోవడంతో 20వ తేదీకి వాయిదా వేసి నిర్వహించినా పరిస్థితి అలాగే ఉండటంతో ఈ నెల 2వ తేదీకి వాయిదా వేశారు. వైసిపి నేతలు హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఆదేశాలతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిలర్లు అందరూ ఎన్నికకు హాజరయ్యేందుకు ఎవరూ ఆటంకాలు సృష్టించకుండా ఉండేందుకు నగర పంచాయతీ కార్యాలయంకు ఉన్న దారులన్నీ మూసివేసి బారికేడ్లను ఏర్పాటు చేశారు.

చైర్మన్ పీఠం టిడిపికే?

నగర పంచాయతీ చైర్మన్ పీఠాన్ని ముగ్గురు సభ్యులు మాత్రమే ఉన్న టిడిపి కైవసం చేసుకోనుంది. దీని కోసమే గత నెల 19, 20 తేదీల్లో ఎన్నిక జరగనీయకుండా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైసిపి కౌన్సిలర్లను అడ్డుకున్నారు. అప్పటికే ముగ్గురు వైసిపి కౌన్సిలర్లను టిడిపి తన వైపు తిప్పకుంది. మరో ఇద్దరు మద్దతు తెలిపారు. అయినా ఎమ్మెల్యేతో కలిపి తొమ్మిది మంది మాత్రమే ఉన్నారు. ఎలాగైనా చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని ఇద్దరి కోసం వేట ప్రారంభించి 9, 19 వార్డుల కౌన్సిలర్లు దుర్గారావు, సత్యనారాయణలకు పసుపు కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ ఇద్దరు చేరికతో ఎమ్మెల్యేతో కలిపి 11 మంది అయ్యారు. దీంతో సోమవారం జరిగే ఎన్నికలో చైర్మన్ పీఠం టిడిపి వశం కానుంది. వైసిపికి మిగిలిన తొమ్మిది మంది కౌన్సిల్ కు హాజరై చైర్మన్ పదవికి నామినేషన్ వేస్తారని ఆ పార్టీ నేతలు తెలిపారు.

కుక్కలు, కోతుల నియంత్రణకు చర్యలు

వివిఎంసి వివిఎస్ సోమశేఖరరెడ్డి

ప్రజాశక్తి-విజయవాడ

ఆవులు, కుక్కలు, పందులు, కోతులు, పాముల బెడద నుంచి ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండటానికి పలు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (విఎఎస్) బయ్యపురెడ్డి సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. నగర వ్యాప్తంగా ప్రతి డివిజన్ స్థాయిలో కుక్కల బెడద కొంత వరకు ఎక్కువగా ఉన్నా ఎక్కడికక్కడ వాటి నుంచి ప్రజలను కాపాడేందుకు విఎంసి పలు రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు. కుక్కలు, ఆవులు, ఇతర వాటిని నియంత్రణ చేయడానికి ఏదేని చర్య తీసుకోవాలని అనుకునే లోపే జంతు ప్రేమికుల నుంచి పలు రూపాల్లో సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. జంతువుల బెడద, వాటి రక్షణతో పాటు నిత్యం వాటి నుంచి ప్రజలకు ఇబ్బందులు ఎదురు కాకుండా ఉండే విధంగా విఎంసి తీసుకుంటున్న చర్యల గురించి సోమశేఖరరెడ్డి 'ప్రజాశక్తి'కి వివరించారు.

ప్రశ్న: ఆవుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు వివరించగలరు?

జవాబు: సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన షెడ్‌కు వీధుల్లో (మిగతా 2లో)

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా వీధి పోరాటాలు

- రాజకీయాలకతీతంగా ప్రజలంతా కలిసిరావాలి
- సిపిఎం నేతలు బాబూరావు, కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజలకు ఉరితాళ్లుగా మారనున్న విద్యుత్ స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా వీధి పోరాటాలు నిర్వహించాలని, ఇందుకు రాజకీయాలకతీతంగా ప్రజలంతా కలిసి రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రా ష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడలోని గవర్నర్‌పేట శ్రీశ్రీ భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. తొలుత నివాస గహాలకు స్మార్ట్ మీటర్లు బిగించాలని ఏపీసీపీడీసీఎల్ విడుదల చేసిన ఆదేశాల కాపీలను వారు ప్రదర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో 17 లక్షల స్మార్ట్‌మీటర్లు బిగించాలని గత నెల 29 తేదీన ఎపిసిపిడిసిఎల్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇది తొలి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకిస్తున్న కానుక అని విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సముదాయాలకు స్మార్ట్ మీటర్లను ఇప్పటికే బిగించారని గుర్తు చేశారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కూటమి తీసుకుంటున్న నిర్ణయాల వల్ల రానున్న కాలంలో విద్యుత్ రంగానికి సంబంధించి ఎపిసిపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్, ఇపిడిసిఎల్ శాశ్వతంగా ఉండవని, అదాని విద్యుత్ సంస్థగా మారుతుందని అన్నారు.

ఎపిసిపిడిసిఎల్ విడుదల చేసిన కాపీలను చూపుతున్న బాబూరావు, కాశీనాథ్

మీటర్లను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామని, 200 యూనిట్లపైన విద్యుత్ వాడకందారులకు మాత్రమేనని నమ్మబలుకుతూ దశల వారీగా ప్రతి ఇంటికీ స్మార్ట్ మీటర్లు బిగిస్తారన్నారు. ఇళ్లకు బాగున్న మీటర్లను తొలగించి, స్మార్ట్ మీటర్లను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక్కో స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు రూ.10 వేల నుంచి 13 వేల వరకు ఖర్చు అవుతుందని, 93 నెలల్లో రెంట్ పేరుతో విద్యుత్ బిల్లుల్లో (మిగతా 2లో)

అవకతవకలు లేకుండా సరుకులు పంపిణీ

రేషన్ దుకాణాల పునఃప్రారంభంలో మంత్రి కొల్లు

రేషన్ పంపిణీని ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి -కలెక్టరేట్ (కృష్ణా)

ప్రజా పంపిణీలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం బందరులోని 37వ డివిజన్ రాజుపేటలోని చౌక ధరల దుకాణం నెంబరు 7ను ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి మంత్రి పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రజల కోరిక మేరకు మరలా చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రేషన్ వాహనాలపై ప్రజలు, రేషన్ డీలర్ల నుండి అనేక రకాలైన ఫిర్యాదులు రావడం, బియ్యం పక్కదారి పడుతున్నాయనే (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

అవకతవకలు లేకుండా సరుకులు పంపిణీ

ఆరోపణల నేపథ్యంలో రేషన్ షాపుల్లోనే సరుకులు అందించాలని నిర్ణయించామన్నారు. ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు షాపుకు వెళ్లి సరుకులు తెచ్చుకునే వెసులు బాటు కల్పించామన్నారు. అదే సమయంలో దగ్గరలో ఏ షాపు ఉంటే ఆ షాపులో రేషన్ తీసుకునే అవకాశం ఉందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో దాదాపు 70 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా మరో 20 వేల దరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయన్నారు. కార్డుల విషయంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని వాటికి కాలపరిమితి లేదన్నారు. బియ్యం వద్దనుకునే వారికి ఆ బియ్యం ఖరీదును నేరుగా లబ్ధిదారులకు అందించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. బియ్యానికి బదులుగా రాగులు, సజ్జలు వంటి చిరుధాన్యాలను కూడా ప్రభుత్వం సరఫరా చేయాలని ఆలోచిస్తుందన్నారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఎవరికి ఇబ్బంది కలిగినా జిల్లా పౌరసరఫరాల అధికారిని సంప్రదించేలా వారి సెల్ ఫోన్ నెంబర్తో ఒక బోర్డును ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నెలా ఐదో తేదీలోగా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు, మంచానికి పరిమితమైన వారికి సంబంధిత డీలర్లు వారి ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు అందజేస్తారన్నారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ జిల్లాలో 5.22 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 1059 చౌక దుకాణాలకు నిత్యావసర సరుకులు సరఫరా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఒ వి.పార్వతి, పౌరసరఫరాల సంస్థ డిఎం శిరీష, ఆర్‌డిఒ కె.స్వాతి, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ కౌన్సిలర్ చిన్ని, తహసిల్దారు పి మధుసూదన్ రావు, రేషన్ డీలర్ సైకం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా వీధి పోరాటాలు

కలిపి మీటర్‌కు అయ్యే ఖర్చును ముక్కుపిండి వసూలు చేస్తారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం గడిచిన ఈ తొమ్మిది మాసాల్లో విద్యుత్ సర్దుబాటు, సర్‌ఛార్జీ ఇలా నాలుగు రకాల ఛార్జీల రూపంలో ప్రజలపై విద్యుత్ భారాలను మోపిందన్నారు. సెల్‌ఫోన్‌కు ముందస్తుగా డబ్బులు చెల్లించి రీఛార్జ్ చేయించుకున్నట్లుగానే ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లకు కూడా ముందుస్తుగానే డబ్బులు చెల్లించాలని అన్నారు. అంతేకాకుండా సాయంత్రం 6 నుంచి 10 గంటల్లోపు ఒక ధర, పగలు ఒక ధర, రాత్రి ఒక ధర, పీక్ అవర్స్‌లో ఒక ధర అంటూ విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తోందన్నారు. స్మార్ట్ మీటర్లను పగలకొట్టమని, అడ్డుకోవాలని, వీటిని రద్దు చేస్తామని ప్రస్తుత సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గత వైసిపి ప్రభుత్వంలో పిలుపునిచ్చి, ఇప్పుడు అవే మీటర్లను పెడుతున్నామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని దుయ్యబట్టారు. రైతులు ప్రతిఘటిస్తే స్మార్ట్‌మీటర్లను వ్యవసాయ పంపుసెట్లకు బిగించడం ఆగిందని, అదే స్థాయిలో విద్యుత్ గృహ వినియోగదారులు, టిడిపి కార్యకర్తలు సైతం స్మార్ట్‌మీటర్లను అడ్డుకోవాలని కోరారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఇంటింటికీ సంతకాల సేకరణ, డోర్స్‌కు స్టిక్కర్లు అంటించడం, వినియోగదారులతో గ్రూపు మీటింగ్‌లు, విజయవాడ విద్యుత్ సౌధా వద్ద ఆందోళన ఇలా పలు రూపాల్లో సిపిఎం నిరసనలు తెలియజేసిందన్నారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు ఇక నుంచి వీధుల్లోనే ప్రజలను కలుపుకొని ప్రత్యక్ష కార్యాచరణకు దిగి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పారదర్శకంగా సరుకులు పంపిణీ : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పారదర్శంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేసేందుకు రేషన్ షాపులను పున:ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రేషన్ షాపుల పున:ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ఆదివారం విద్యాధరపురంలో డీలర్ గురునాథం రేషన్ షాపులో కలెక్టర్ లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో 957 రేషన్ షాపుల ద్వారా 5,90,243 కార్డుదారులకు ఎనిమిది వేల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన 57,690 మంది కార్డుదారులను గుర్తించామని వారికి ఇంటి వద్దకే రేషన్ డీలర్లు సరుకులను తీసుకెళ్లి అందజేస్తారని చెప్పారు. ప్రతి నెల ఐదో తేదీలోపు దివ్యాంగులు , 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటికే రేషన్ సరుకులు తీసుకువెళ్లి అందజేయాలని ఆదేశించామన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రతినెలా 1 నుంచి 15వ తేదీలోగా సరుకులు సరఫరా చేయాలని డీలర్లకు ఆదేశాలిచ్చామని, ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ షాపులు ద్వారా సరుకులు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని రేషన్ షాపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దానిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్నామని, మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేసి రేషన్ సరఫరాపై కార్డుదారులు తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చని అన్నారు. నాణ్యమైన ఫోర్టీ ఫైడ్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, రేషన్ షాప్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్, డిఎస్ఓ ఎ.పాపారావు, ఎఎస్ఓ చల్లా లక్ష్మీనారాయణరెడ్డి, కార్పొరేటర్ ఎం.రత్నకుమారి పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రీడాకారులు పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు అవసరమైన శక్తితో పాటు యుక్తికి యోగా ఉపయోగపడుతుందని, ప్రతిఒక్కరూ యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల సందర్భంగా ఆదివారం విజయవాడలోని బీఆర్‌టీఎస్ యోగాస్ట్రీట్‌లో క్రీడాకారుల థీమ్ యోగా కార్యక్రమం జరిగింది. అథ్లెటిక్స్, ఆర్చరీ, బాక్సింగ్, బ్యాడ్మింటన్, క్రికెట్, ఫుట్‌బాల్, జూడో, కబడ్డీ, నెట్‌బాల్, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, హాకీ, టేబుల్ టెన్నిస్, హ్యాండ్‌బాల్, రెజ్లింగ్ విభాగాల క్రీడాకారులు, జిమ్ ట్రైనర్లు యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ యోగాసనాలను ప్రతిఒక్కరూ నేర్చుకొని జీవితాంతం ఆచరించడం ద్వారా ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లోనూ ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు థీమ్ యోగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా క్రీడాకారులతో యోగాసనాలు ప్రాక్టీస్ చేయడం ఆనందంగా ఉందన్నారు.

కుక్కలు, కోతుల నియంత్రణకు చర్యలు

తిరుగుతున్న ఆవులను తరలించడం జరుగుతుంది. వాటి మేపేందుకు దూడకు రూ.200, ఆవుకు రూ.500 చొప్పున విఎంసి వసూలు చేస్తుంది. ప్రస్తుతం ఈ షెడ్డులో నాలుగు ఆవులు మాత్రమే ఉన్నాయి. అయితే పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని కండ్రిక కాలువ పక్కన విఎంసికి చెందిన ఎకరం స్థలాన్ని పరిశీలించి, దానిలో షెడ్డు నిర్మాణం చేపట్టాలనే ఆలోచనలో ఉన్నతాధికారులున్నారు. ఈ షెడ్డు నిర్మాణం పూర్తి అయితే రోడ్లపై ఆవుల బెడద నివారణకు కొంత వరకు పరిష్కారం ఉంటుంది. నగర వ్యాప్తంగా అవులు వీధుల్లో వెయ్యి వరకు సంచరిస్తున్నాయి. సత్యనారాయణపురం, భవానీపురం, కృష్ణలంక, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో వీధుల్లో ఎక్కువుగా ఉంటాయి. అవులకు గోశాల అవసరం. దీనికి పది నుంచి 20 ఎకరాల వరకు భూమి ఉండాలి. ఇస్కాన్ సంస్థకు పది ఎకరాల స్థలం ఇస్తే గోశాల నిర్వహిస్తామన్నారు. స్థలాభావం వల్ల గోశాల ఏర్పాటుకు కొంత కష్టంగానే ఉంది.

ప్రశ్న: కుక్కల నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

జవాబు: విజయవాడ నగర వ్యాప్తంగా కుక్కల బెడద కొంత వరకు ఉన్న మాట వాస్తవమే. అయితే వాటి సంఖ్య పెరగకుండా ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతుంటాయి. కుక్కల ఉత్పత్తి నియంత్రణలో భాగంగా రోజుకు సగటున 35 నుంచి 40 వరకు ఆపరేషన్లు జరుగుతుంటాయి. గడిచిన సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు 8,400 ఆపరేషన్లు జరిగాయి. హైదరాబాద్‌కు చెందిన నవోదయ వెట్ సొసైటీ సంస్థ ఎక్సెల్‌ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన యానిమల్ బర్త్ కంట్రోల్ సెంట్రల్ ద్వారా కుక్కలకు ఆపరేషన్లు జరుగుతున్నాయి. విజయవాడ నగరంలో సుమారు 20 వేల వరకు కుక్కలు ఉండవచ్చని ఒక అంచనా. అలాగే పెంపుడు కుక్కలు 15 వేల వరకు ఉంటాయి. సర్కిల్ వారీగా డాగ్ వ్యాన్ ఒక్కొక్కటి చొప్పున అవసరం. ఒక్కొక్క వాహనం కొనుగోలుకు రూ. పది నుంచి పదిహేను లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఐదారు మాసాల నుంచి టెండర్ ప్రాసెస్‌లో ఉన్నాయి. ఆపరేషన్లు చేయనీయకుండా జంతు ప్రేమికుల నుంచి పలు రూపాల్లో అడ్డంకులు ఎదురవుతున్నాయి.

ప్రశ్న: పందుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు వివరించండి?

జవాబు: విజయవాడ నగరంలో పందుల పెంపకందారులతో సమావేశం నిర్వహించి, పందుల పెంపకానికి కావాల్సిన స్థలం సదుపాయం కల్పించి, అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగింది. పాతపాడు ప్రాంతంలో రెండు ఎకరాల స్థలాన్ని 53 మంది పందుల పెంపకం దారులకు స్థలాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఆ స్థలంలో షెడ్లు ఏర్పాటు చేసుకొని, అక్కడే కాంపౌండ్, విద్యుత్, వాటర్ వంటి సదుపాయాలు కూడా కల్పించడం జరిగింది. భవానీపురం ఐరన్‌యార్డు, కండ్రిక, సింగ్‌నగర్, మధురానగర్ తదితర ప్రాంతాల్లో సుమారు వెయ్యికు పైగా పందులుండవచ్చు.

ప్రశ్న: కోతుల నివారణకు తీసుకుంటున్న చర్యలు?

జవాబు: ఇటీవల కాలంలో కోతుల సంఖ్య కొంత వెనుకపట్టు పట్టింది. గతంలో బాగా నగరంలో సంచరించేవి. నదీ వెంట, కెనాల్స్, హిల్ ఏరియా తదితర ప్రాంతాల్లో ఎక్కువుగా సంచరిస్తా ఉంటాయి. రెండు టీమ్స్‌ను ఏర్పాటు చేసి, కోతులను పట్టుకోవడం జరుగుతుంది. ఒక్కొక్క కోతికి రూ. 850 ఇస్తుంటాం. ఈ ఏడాది కాలంలో వెయ్యి కోతుల వరకు పట్టుకొని ఉంటాం. సగటున రూ.8.50 లక్షల వరకు విఎంసికి ఖర్చు అయింది. పట్టుకున్న కోతులను కొండపల్లి ఏరియాలో వదిలేయడం జరుగుతుంది. అయినా అవి మళ్లీ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తోంది.

ప్రశ్న: పాములను ఎలా నియంత్రిస్తున్నారు?

జవాబు: నగరం మీదుగా మూడు ప్రధాన కాలువలు, బుడమేరు వాగు నిత్యం ప్రవహిస్తూ ఉంటాయి. వీటిల్లోనూ, ఖాళీ స్థలాలు, జంగిల్‌గా ఉన్న ప్రాంతాల్లో పాములు ఎక్కువుగా సంచరిస్తూ ఉంటాయి. ఇటీవల కాలంలోనే సుమారు 50 పాముల వరకు పట్టుకోవడం జరిగింది. అయితే వీటిని పట్టుకుని వేరే ప్రాంతంలో వదిలేయాలన్నా...అయ్యే ఖర్చుకు ప్రొవిజన్ లేదు.

ప్రశ్న: కబేళా నిర్వహణ ఎలా జరుగుతుంది?

జవాబు: కబేళా క్లీనింగ్, స్వీపింగ్, దాని నిర్వహణను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుంది. దీనిలో 15 మంది ఉన్నారు. వాచ్‌మెన్‌లు ముగ్గురున్నారు. దానిని శుభ్రంగా ఉంచడం జరుగుతుంది. మాంసం కటింగ్ దగ్గర నుంచి దాని సరఫరా, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ క్లీనింగ్ చేయడం జరుగుతుంది. మా పరిధిలోని అవులు, కుక్కలు, పందులు, కోతుల నియంత్రణ, వాటి నిర్వహణకు మా విభాగానికి ఏడాదికి రూ. మూడు కోట్ల వరకు ఖర్చు అవుతుంది.

రీ సర్వేతో బాదుడే

వ్యతిరేకత ఎదురవుతున్నా చట్ట విరుద్ధంగా కూటమి ప్రభుత్వం మాత్రం రాబడే లక్ష్యంగా చేసుకొని వసూలు చేస్తుంది. ఈ పన్నుల పెంపు అటు గృహ యజమానులతో పాటు అద్దెదారులపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ప్రతి ఆరు మాసాలకు ఒక సారి చెల్లించాల్సిన ఆస్తి పన్నులను నిర్దేశించిన గడువులోగా ముందస్తుగానే చెల్లించడం లేదనే సాకుతో పెంచిన పన్నులతో పాటు అదనంగా ఫెనాల్టీలు విధిస్తూ భారీగా పన్నులను వసూలు చేస్తున్నారు.

ఏడాదికేడాదికి పెరిగిపోతున్న పన్నులు

గడిచిన 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకూ అలాగే ప్రస్తుతం నడుస్తున్న ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను టార్గెట్స్, వాటి రాబడిని పరిశీలిస్తే పైపైకి పెరగడమే తప్ప తగ్గే పరిస్థితి లేకుండా పోయిందని తెలుస్తుంది. ప్రస్తుత ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26) రూ. 220 కోట్లు పన్ను రాబడి లక్ష్యంగా విఎంసి టార్గెట్ నిర్దేశించుకుంది. అయితే గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో పెరిగిన పన్ను భారాలను పరిశీలిస్తే...2019-20 ఆర్థిక సంవత్సరంలో నగరంలోని 2,20,766 అసెస్‌మెంట్ల ద్వారా రూ. 102.36 కోట్ల రాబడి వచ్చింది. అలాగే 2020-21లో 2,22,093 అసెస్‌మెంట్ ద్వారా రూ. 105.24 కోట్లు, 2021-22లో 2,23,285 అసెస్‌మెంట్లకు రూ. 124.52 కోట్లు, 2022-23లో 2,26,682 అసెస్‌మెంట్స్ ద్వారా రూ.175.33 కోట్లు, 2023-24లో 2,29,543 అసెస్‌మెంట్స్ ద్వారా రూ.160.74 కోట్లు, అదే విధంగా గడిచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2,35,357 అసెస్‌మెంట్స్ ద్వారా రూ. 177.63 కోట్లు ఆస్తి పన్నుల రూపంలో నగరపాలక సంస్థకు రాబడి వచ్చింది. ఇదే రీతిలో నీటి ఛార్జీల మోత కూడా తప్పలేదు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో 1,15, 319 నీటి కుళాయి కనెక్షన్ల ద్వారా 20.96 కోట్ల రాబడి నీటి ఛార్జీలు ద్వారా వచ్చింది. అలాగే 2020-21లో 1,16,376 కనెక్షన్ల ద్వారా రూ. 22.22 కోట్లు, 2021-22లో 1,17,222 కనెక్షన్ల ద్వారా రూ. 28.33 కోట్లు, 2022-23లో 1,17,513 కనెక్షన్ల ద్వారా రూ, 36.21 కోట్లు, 2023-24లో 1,18,201 కనెక్షన్ల ద్వారా 24.19 కోట్లు, 2024-25లో 1,20,326 నీటి చార్జీ కనెక్షన్ల ద్వారా రూ. 32.39 కోట్ల మేర నగర వాసుల నుంచి విఎంసి వసూలు చేసింది. ఇదే రీతిలో డ్రైయినేజీచార్జీలు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెంచేసి కోట్లాది రూపాయలు వసూలు చేశారు.

జెఎన్ఎన్‌యుఆర్ఎం గృహాల పైనా భారం

ప్రస్తుతం జరుగుతున్న రీ-సర్వే అక్రమ నిర్మాణాలు, సూపర్ స్ట్రక్చర్ తదితర రూపాల్లో ఇళ్ల యజమానులపై 20 శాతం నుంచి నూరు శాతం వరకు పన్నుల భారాలను ప్రభుత్వం మోపనున్నది. ఒక ఇంటి నిర్మాణంలో 20శాతం నుంచి 100 శాతం డివియేషన్ ఉందని రీ-సర్వేలో తేలితే దానంతట అదే ఆస్తి పన్నులు పెరుగుతాయని, అధికారుల చేతుల్లో ఏమి లేదని రెవెన్యూ అధికారులు వివరిస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా ఇప్పటి వరకు పన్నులు వేయని ఇళ్లకు కూడా పన్ను బాధుడు ఉంటుంది. విజయవాడ సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్ ఎదురుగా ఉన్న జి+3 జెఎన్ఎన్‌యుఆర్ఎం గృహాలకు గడిచినా ఐదారు సంవత్సరాల్లో ఇప్పటి వరకు ఇంటి పన్నులు వేయలేదు. కానీ ప్రస్తుతం ఎవరి పేరుమీద ఇల్లు ఎలాట్ అయ్యాయో వారు సచివాలయం వద్దకు వెళ్లి, వారి వివరాలను నమోదు చేసుకున్నట్లయితే ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందని ఈ మేరకు విఎంసి అధికారులు తాకీదులు పంపించారు. ఈ నెల 2 సోమవారం నుంచి సంబంధిత ఎలాట్ అయిన వారు సచివాయంలో పేర్లు నమోదు చేసుకున్నట్లయితే త్వరలోనే ఇళ్లకు ఆస్తి పన్ను విధిస్తామని, అయితే పది సంవత్సరాల వరకు వాటి రిజిస్ట్రేషన్లు ఉండవని 59వ డివిజన్‌లోని జెఎన్ఎన్‌యుఆర్ఎం గృహాలున్న పరిధిలోని సచివాలయ రెవెన్యూ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇదే విధంగా హిల్ ఏరియాలో ఉన్న సుమారు 25 వేల గృహాలతో పాటు డ్రైయినేజీ, రైల్వే కట్టలు, కృష్ణారిటైనింగ్ వాల్ వెంబడి నివాసాలుంటున్న ఇతర అసైన్డ్ భూముల్లో దశాబ్దాల తరబడి ఉంటున్న పేదల నివాసాలకు సూపర్ స్ట్రక్చర్‌పేరుతో ఇప్పటి నుంచి ఇళ్ల పన్నులు విధించడం జరుగుతుందని సంబంధిత అధికారులు వెల్లడిస్తున్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

డిమాండుకు తగిన పంటలు సాగు చేయాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-ఘంటసాల : రైతులు మార్కెట్లో డిమాండుకు అనుగుణంగా పంటలు ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. ఆదివారం ఘంటసాల మండలం కొడాలిలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ యూనివర్సిటీ అనుబంధ కృషి విజ్ఞాన కేంద్రం-ఘంటసాల ఆధ్వర్యంలో వికసిత కషి సంకల్ప అభియాన్ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోటిన్నర మంది రైతులతో ప్రత్యక్ష సంభాషణ చేసేలా 700 జిల్లాల్లో రెండు వేల శాస్త్రీయ బృందాలతో చేపట్టిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం దేశవ్యాప్త రైతాంగానికి మేలు చేస్తుందన్నారు. వ్యవసాయంలో సాగు వ్యయం తగ్గించేందుకు ప్రభుత్వం యాంత్రికరణను విశేషంగా ప్రోత్సహిస్తూ రైతులకు యాభై శాతం రాయితీపై యంత్ర పరికరాలు అందిస్తోందన్నారు. ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, కష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ సుధారాణి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమాజం బాగుం డాలన్నా ప్రతి ఒక్కరి భవిష్యత్తు ప్రయోజనకరంగా ఉండాలన్న మాదక ద్రవ్యాలకు బానిస కారాదని మచిలీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి కే స్వాతి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నుండి లక్ష్మీ టాకీస్ వరకు వయో వద్దులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో నషాముక్త భారత్ అభయాన్ పేరుతో మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్ 1వ తేదీ నుండి 26వ తేదీ వరకు నషా ముక్త భారత అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, గంజాయి, మారిజువాన వంటివి మాదకద్రవ్యాలన్నారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనమన్నారు. ప్రజలు ఎవరూ కూడా ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వారి మంచి భవిష్యత్తును నాశనం చేసుకోరాదన్నారు. మత్తు పదార్థాలకు బానిసైతే కుటుంబాలు, సమాజం దెబ్బతింటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సిహెచ్ రాజా, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి. కామరాజు, డి ఎస్ డి ఓ ఝాన్సీ, లక్ష్మి, చిలకలపూడి సిఐ అబ్దుల్ నబీ, దివ్య యోగ మందిర్ ఏపీ యోగ సభ గురువులు గురునాథ బాబు పాల్గొన్నారు .

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కలక్టరేట్‌లో సోమవారం కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేషన్‌షాపుల్లో నిత్యావసరాలు పంపిణీ

అవనిగడ్డలో సరుకులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

రేషన్ షాపుల నుంచి ప్రజలకు అందించే నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం కృష్ణాజిల్లాలో పలుచోట్ల నాయకులు, అధికారులు ప్రారంభించారు. 1వ తేదీ నుంచి 15 వతేదీ వరకు రేషన్‌దుకాణాల్లోనే సరుకులు అందిస్తారని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం, పెదప్రోలు షాప్ నెంబర్-5 చౌక ధర దుకాణాన్ని సర్పంచ్ ఏసుబాబు ప్రారంభించారు. మాజీ పీఏసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల శరత్చంద్రబాబు(బుజ్జి బాబు), పెదప్రోలు గ్రామ జనసేన పార్టీ కన్వీనర్ బాచు శ్రీనివాసరావు, పరుచూరి సాయి బాబు పాల్గొన్నారు.

అలాగే మండలంలోని కోసూరువారిపాలెం గ్రామంలో గల రేషన్ షాపులో ఆదివారం రేషన్ సరుకుల పంపిణీని సర్పంచ్ కోసూరు అనూష ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, వీఆర్వో నీలికాంత్, గ్రామ ప్రముఖులు కోసూరు శివనాగ మల్లేశ్వరరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కోసూరు రవీంద్రబాబు, యక్కటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** మండలంలోని కేసరపల్లి గ్రామంలో రేషన్ దుకాణాలను కూటమి నాయకులు కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించి సరుకులు పంపిణీ చేశారు. టీడీపీ కేసరపల్లి గ్రామ అధ్యక్షులు కోసూరి వెంకటేష్ , మూల్పూరు మాధవన్, మల్లంపాటి బన్ను, ప్రతాప్, ఈశ్వర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - నందివాడ :** మండలంలోని పలు గ్రామాలలో మండల రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో రేషన్ షాపులు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ ఎన్.గురుమూర్తి రెడ్డి, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, డీలర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు :** నేటి నుండి ప్రతినెల 1 నుండి 15వ తేదీ వరకు లబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయంలో రేషన్ షాపుల నుండి నిత్యవసర సరుకులు పొందవచ్చునని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. స్థానిక మచిలీపట్నంరోడ్‌లోని ఎడ్ల అప్పారావుకు చెందిన రేషన్ షాపును ఆదివారం ఆయన పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ ,మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీ దాస్, పామర్రు పట్టణ టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలం రామరాజుపాలెంలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దారు డి రాజ్యలక్ష్మి, కూటమి నాయకులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. గూడూరు డిసి చైర్మన్ పోతన స్వామి, ఎన్ ఎ భేగ్, మాజీ సర్పంచ్లు గంజాల వేణుగోపాలరావు, గోపి నాగబాబు, ఆర్ఐ ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో రేషన్ దుకాణంలో సరుకులు పంపిణీ చేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్, త్రినాధ్ మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి శ్రీనివాసరావు, బాల బత్తిన బుజ్జి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండలంలోని పమిడిముక్కలలో రేషన్‌దుకాణాన్ని గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీత ఆదివారం ప్రారంభించారు. అలాగే మండలంలోని అయినపూడి, కూడేరు లంకపల్లి, తాడంకి, చోరగుడి గ్రామాలలో రేషన్ షాపులను అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో తాసిల్దార్ నవీన్, ఆముదాలపల్లి గోపాలకష్ణ, చొరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి,తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ మండలంలో రేషన్ షాపులను ఆదివారం పున ప్రారంభించారు. మొత్తం మండలంలో 20 షాపులు ఉండగా అవనిగడ్డలో రేషన్ షాపును ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పున ప్రారంభించారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతిదేవి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, మాజీ ఎంపీపీ బం డే కనకదుర్గ ,బావ దేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** గుడివాడ, రూరల్ మండలాల్లోనీ రేషన్ దుకాణాల్లో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభిం చారు. తొలుత పట్టణంలోని 15వ వార్డు గుడ్ మేన్ పేటలోని ఐదో నెంబర్ రేషన్ దుకాణంలో సరుకులు పంపిణీ ప్రారంభించారు. అనంతరం రూరల్ మండలం బిల్లపాడు గ్రామంలోని 26వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సరుకులు అందించారు. తాసిల్దార్ రామకోటేశ్వరరావు, ఎండిఓ విష్ణుప్రసాద్, ఆర్.ఐ నాగబాబు, టిడిపి పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, మండల టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో...

పామర్రులో...

నందివాడలో..

లైంగిక వేధింపుల కేసులో రిమాండ్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం జవ్వారు పేటలోని ఓ బాలికను లైంగిక వేధింపులకు గురిచేసి అసభ్యంగా ప్రవర్తించిన విశ్రాంత ఉపాధ్యాయులు తక్కీశెట్టి నట దేవేందర్ రావు(85) అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. పోలీసులు ఫోక్సో యాక్ట్ నమోదు చేసిన నేపథ్యంలో న్యాయమూర్తి 15 రోజుల రిమాండ్ విధించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం విద్యుత్ సబ్ స్టేషన్ 11కెవి పరిధిలోని కొన్ని గ్రామాల్లో ఈ నెల 2వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కవుతరం, వడ్లమన్నాడ పీటర్ పరిధిలోని కవుతరం, వడ్లమన్నాడు, వేమవరం, వేమవరం పాలెం, గాదేపూడి గ్రామాల్లో విద్యుత్ లైన్ లకు ఆటంకం కలిగించే చెట్లను తొలగించేందుకు గాను విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

గ్రంథాలయాల్లో ఆటల పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక గ్రేడ్ 2 శాఖ గ్రంధాలయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో నానమ్మ, తాతయ్యల దగ్గర విన్న కథలను విద్యార్థులచే చెప్పించారు. అనంతరం స్కిప్పింగ్ పోటీలు నిర్వహించినట్లు గ్రంథాల అధికారిని టి. వాణి తెలిపారు

శంకర్ బాబుకు కేక్ తినిపిస్తున్న పామర్రు ఎమ్మెల్యే వర్ల

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పామర్రు : మార్కెటింగ్ యార్డు మాజీ చైర్మెన్, టిడిపి సీనియర్ నాయకులు మండపాక శంకర్ బాబు జన్మదిన వేడుకలు పామర్రు లో ఘనంగా జరిగాయి. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకర్ బాబుకు కేకు కట్ చేసి తినిపించారు. స్థానిక పాలసీతల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు పల్లి గణేష్, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీ దాస్, జిల్లా టిడిపి సహాయ కార్యదర్శి చాట్ల పెద రమేష్ ,పామర్రు పట్టణ టిడిపి అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ తదితరులు పాల్గొని శంకర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-మొవ్వ :** మొవ్వ మండలం కూచిపూడి సర్పంచ్ కొండవీటి విజయలక్ష్మి భర్త, లైన్స్ క్లబ్ మెంబర్, ఇసార్ పెట్రోల్ బంక్ అధినేత కొండవీటి అమరబాలేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఆదివారం తన గహంలో జరిగాయి. కేక్ కటింగ్ చేసి, అనంతరం మిఠాయిలు పంచారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు. జొన్నలగడ్డ హనుమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక టిడిపి కార్యాలయంలో సూపర్ స్టార్ కష్ణ జయంతి వేడుకలను శివాజీ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరి జగన్ మోహన్‌రావు, వెనిగండ్ల రామకష్ణ, పలువురు కష్ణ అభిమానులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోపవరపు సునీల్, కష్ణ అభిమాన సంఘం నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

4న 'వెన్నుపోటు దినం నిరసన'

ప్రజాశక్తి - కంచికచర్ల : రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 4న నిర్వహించ తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి శ్రేణులకు ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సూచించారు. నియోజకవర్గ కేంద్రాల్లో వైసిపి నిర్వహించ తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఆదివారం కంచికచర్లలో సమావేశం అయ్యారు. కంచికచర్ల మండల కన్వీనర్ బండి మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల, వీరులపాడు మండల కన్వీనర్లు బండి మల్లికార్జున రావు, ఆవుల రమేష్ బాబు, కంచికచర్ల ఎంపీపీ షేక్ మలక్ బషీర్, పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భవానీపురం : వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 4న తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం స్థానిక భవానీపురంలోని వైసిపి నాయకులు కొనకళ్ళ విద్యాధరరావు నివాసంలో వైసిపి పిఎసి సభ్యులు పశ్చిమ నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నియోజకవర్గ వైసిపి కార్పొరేటర్లు, నాయకులతో కలిసి వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించి అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నిరసన కార్యక్రమం స్థానిక 40 డివిజన్లో గల బ్యాంక్ సెంటర్ వద్ద వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి నిరసన ర్యాలీ ప్రారంభమై ఎమ్మార్వో ఆఫీస్ వరకు నిరసన ప్రదర్శనగా వెళ్లి తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ ఇన్చార్జ్లు, నాయకులు, జిల్లా పార్టీ, అనుబంధ విభాగ నాయకులు, నియోజకవర్గ స్థాయి పార్టీ, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు మాజీ డైరెక్టర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ బాధ్యతలు స్వీకరిస్తున్న ఉపాధ్యాయులు షేక్ మహబాషా

ప్రధానోపాధ్యాయులుగా బాబా సాహెబ్ బాధ్యతలు

ప్రజాశక్తి - తిరువూరు : ఇటీవల జరిగిన ప్రధానోపాధ్యాయుల ఉద్యోగోన్నతుల్లో గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా షేక్ బాబా సాహెబ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పాఠశాల ఉపాధ్యాయులు జి.ఆదిలక్ష్మి, ఎస్.వి.బి.రాజేంద్ర ప్రసాద్, ఎం.రాం ప్రదీప్, సాంబశివరావు, ఏ.వెంకటేశ్వర్లు, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మునుకుళ్ళ జడ్పీ హైస్కూల్‌కు జక్కేపల్లి మురళీకృష్ణ, ముష్టికుంట్లకు బి.వీరభద్రం ప్రధానోపాధ్యాయులుగా నియమితులయ్యారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలంలోని వేంచేసియున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా పెనుపహాడ్ మండలం దోసపాడు గ్రామానికి చెందిన దొంగలి మంగయ్య కవిత దంపతులు 10,116 రూపాయలు ఆలయ ఏఈవో తిరుమలేశ్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను శేష వస్త్రాలతో ప్రసాదాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర సంగమం వద్ద యోగాంధ్ర

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాను ప్రతి ఒక్కరూ తమ రోజువారీ దినచర్యలో మొదటి అంశంగా చేసుకోవాలని ఎపి జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా ఆయుష్, పర్యాటకం, వైద్య ఆరోగ్యం తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వీటీపీఎస్ భాగస్వామ్యంతో ఇబ్రహీంపట్నం, పవిత్ర సంగమం వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపి జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు, కలెక్టర్ లక్ష్మీశ వివిధ శాఖల అధికారులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలను అభ్యసించారు. ఈ సందర్భంగా చక్రధర్‌బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి చొరవ కారణంగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఏటా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మొదటిగా గాంధీ హిల్‌పై నిర్వహించామని, ఆదివారం పవిత్ర సంగమం వద్ద నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. జూన్ 21 నాటికి మన జిల్లాలో కొత్తగా పది లక్షల మందికి యోగాను నేర్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయుష్ డిపార్టుమెంట్ 45 నిమిషాల కామన్‌యోగా ప్రొటోకాల్ ఆధారంగా యోగాను ప్రతి వర్గానికీ చేరువ చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

డ్రగ్స్ రహిత జిల్లా, రాష్ట్రం లక్ష్యంగా ప్రత్యేక ప్రచారం

ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు, కలెక్టర్ జి.లక్ష్మీశ ఈగెల్ ఎస్‌పీ ఎన్.నగేష్‌బాబు, ఇతర అధికారులతో కలిసి డ్రగ్స్ వద్దు బ్రో (1972 టోల్ ఫ్రీ నంబరు) నినాదంతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. డ్రగ్స్ భూతాన్ని సమాజం నుంచి తరిమేసే లక్ష్యంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను అమలుచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ పి.శివరామాంజనేయులు, యోగాంధ్ర నోడల్ అధికారులు డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా పర్యాటక అధికారి శిల్ప, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డాక్టర్ వి.రాణి, ఆయుష్ అధికారి డాక్టర్ రామత్లేహి, డాక్టర్ రత్నప్రియదర్శిని, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, విటిపిఎస్ ప్రతినిధులు సిహెచ్.వి.రమణమూర్తి, పి.అనూరాధ, ఎస్ఈలు, ఈఈలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులు,

ఉత్సాహంగా చెస్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చెస్ క్రీడా సంబరాలలో భాగంగా కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కానూరు స్కాట్ స్ప్రెన్ స్కూల్‌లో ఆదివారం జరిగిన ఓపెన్ చెస్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీలలో 178 మంది క్రీడాకారులు పాల్గొన్నారని చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్.ఎస్.ఫణి కుమార్ తెలిపారు. ఏడు రౌండ్లుగా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు ప్రముఖ చెస్ కోచ్ డి.లక్ష్మణ రావు, జై.మల్లేశ్వర రావు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా విజేతల వివరాలు తెలిపారు.

విజేతలు : డి.ధృవేష్, పి. జయ సాకేత్, శివ పవన్ తేజ శర్మ, కె.సీతా సాగర్., జి.కృష్ణా రెడ్డి వరుసగా మొదటి ఐదు స్థానాలు సాధించారు.

చెస్‌లో విజేతలతో కోచ్‌లు, నిర్వాహకులు

రేషన్ షాపుల పునఃప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 50వ డివిజన్లో రేషన్ డిపోల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ బోయి సత్య బాబు ఆదివారం ప్రారంభించారు. రేషన్ డిపోలో నాణ్యమైన బియ్యం, కందిపప్పు, పంచదార, పామాయిల్, చింతపండు వంటి నిత్యావసర వస్తువులు అందించాలని కోరారు. వృద్ధులు వికలాంగులు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి డోర్ డెలివరీ చేయించేలా ప్రత్యేక యంత్రాంగాన్ని వెహికల్స్‌ని ఏర్పాటు చేయాలని కోరారు. డిబిటి విధానం ప్రజా పంపిణీ వ్యవస్థని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే అన్నారు. నాణ్యమైన సరుకులు రేషన్ డిపోలో ఇవ్వాలని కోరుకుంటున్నారని తెలిపారు. రేషన్ కార్డులు దరఖాస్తు చేసిన వారికి ఈ నెల నుంచి రేషన్ విడుదల చేసి రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. రేషన్ డిపోలో దూరంగా ఉన్న ప్రాంతాలకు కొండ ప్రాంతాల ప్రజలకు వెహికల్స్ ద్వారా రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.ఆదిలక్ష్మి, వి.రమేష్, ఎండి రిజ్వాన్, షేక్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో రేషన్ షాపులు పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'రేషన్ దారులకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయం అన్నారు. ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉండటం వలన, ప్రజలకు అవసరమైన సరుకులు సకాలంలో అందుతాయి. ముఖ్యంగా కూలీలు, రైతులు, అన్ని తరగతులకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, డీలర్లు పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ పట్టణం నెహ్రూ నగర్, నందిగామ మండలం అడవిరావులపాడు, చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామాల్లో రేషన్ ద్వారా నిత్యావసర వస్తువులను ఎపి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, గ్రామ సర్పంచ్, కూటమి నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటలవరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ షాపులు పని చేస్తాయని చెప్పారు. 65 యేళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు సౌమ్య వివరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణ, తహశీల్దారు సురేష్,పిడిఎస్ డిప్యూటీ తహశీల్దారు రామమూర్తి రెడ్డి పలువురు టిడిపి నాయకులు ఏచూరి రాము, వీరంకి వీరాస్వామి, కొండూరు వెంకట్రావు, సెగ్మెంట్ రవి, కొండూరు నరసింహారావు, రోశమ్మ, గొట్టుముక్కల రామయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో బియ్యం పంపిణీ చేస్తున్న సత్యబాబు

భవానీపురం : 39వ డివిజన్లో రేషన్ షాపుల్లో రేషన్ పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రేగడి లక్ష్మణరావు, శివ, పార్టీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : పట్టణంలో కాకాని నగరలో గల రేషన్ షాపును స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రేషన్ షాపును ప్రారంభించారు. వృద్ధులకు, వికలాంగులకు రేషన్ డీలర్లు వారి ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు అందజేస్తారన్నారు.

వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో రేషన్ షాపు లను కూటమి నాయకులు ప్రారంభించారు. పార్టీ అధ్యక్షుడు వల్లం కొండ నరసింహారావు పార్టీ సీనియర్ నాయకుడు అత్తులూరి అచ్యుతరావు, పార్టీ యువ నాయకుడు పొందూరు సుధాకర్ సర్పంచ్ జ్యోతిబ్రమం తొట్టెంపూడి మురళి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : రాష్ట్రవ్యాప్తంగా జూన్ 1 నుండి కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో కొండపల్లిలోని 16 రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను కూటమి నేతలు, అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు మాట్లాడారు.

ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలంలోని రామచంద్రాపురం కోమటికుంట గ్రామాల్లో చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు.

వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంలో రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ కేంద్రాలను కూటమి నాయకులతో కలిసి ఇంచార్జి తాసిల్దార్ నాగరాజు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంధ్య గ్రామ సర్పంచి రామవతు కోటి పలు అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామంలోని 20 వా నెంబరు రేషన్ షాపును ప్రారంభించారు. **కంచికచర్ల :** కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో రేషన్ దుకాణాల ద్వారా కంచికచర్ల మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు ప్రారంభించారు. **నందిగామ :** నందిగామ నియోజకవర్గం పలు గ్రామాలలో రేషన్ దుకాణాల ద్వారా సరకులు పంపిణీని ఆదివారం అధికారులు, కూటమి నాయకులతో కలిసి ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు ప్రారంభం చేశారు.

మసులా బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి

● మంత్రి కొల్లు రవీంద్ర

మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : జూన్ మొదటి వారంలో జరగనున్న మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ విజయవంతం చేసేందుకు కషి చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.ఆదివారం రహదారులు భవనాల అతిథి గహంలో మంత్రి మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అధికారులు, పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మసులా బీచ్ ఫెస్టివల్ పకడ్బందీ నిర్వహణకు ప్రచారం, ఆహ్వానం, వేదిక, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మీడియా సమన్వయం తదితర విభాగాల వారీగా కమిటీలు ఏర్పాటు చేస్తామని, ఈ కమిటీల్లో అధికారులు, నాయకులు సభ్యులుగా ఉంటారని, ఉత్సవాలు పూర్తయ్యేంత వరకు ఈ కమిటీలు సమర్థవంతంగా పనిచేస్తాయని తెలిపారు. అదేవిధంగా మంగినపూడి బీచ్ అభివద్ధికి శాశ్వత కమిటీ ఏర్పాటుకు కూడా త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. జూన్ 5వ తేదీన 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణతో మసులా బీచ్ ఫెస్టివల్ కార్యక్రమం ప్రారంభిస్తామని, జూన్ 6, 7, 8 తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిరంతరంగా క్రీడలు, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 2018 మసులా బీచ్ ఫెస్టివల్ కంటే మిన్నగా ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, ఈ కార్యక్రమం అంతటికీ నోడల్ అధికారిగా మెప్మా పీడీ సాయిబాబు వ్యవహరిస్తారని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో మెప్మా పీడి సాయిబాబు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, ఈవెంట్ మేనేజర్ ఆనంద్, తాసిల్దార్ హరనాథ్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని పాల్గొన్నారు.

వీల్‌చైర్ బహూకరిస్తున్న దృశ్యం

కొండలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సుమారు 25 వేల మంది యాత్రికులు అమ్మవారిని దర్శించుకొని పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులను తీర్చుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. దర్శ నానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే దేవస్థానం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వి.వి సత్యనారాయణ, వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

వీల్ చైర్ బహుకరణ : గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన డాక్టర్ బక్కు లక్ష్మీ నాగేంద్రరావు యాత్రికుల సౌకర్యార్థం వీల్ చైర్ ను ఈవో కొండలరావు కు బహు కరించారు. దాత లక్ష్మి నాగేంద్రరావును వారి కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

కనీస సౌకర్యాలు కల్పించాలని యుటిఎఫ్ నాయకుల వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాల్లో ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్లో జరుగుతున్న అసంబ ద్ధాలను సవరించాలని, ప్రమోషన్ కౌన్సిలింగ్ నిర్వహించు సమయంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలని యుటిఎఫ్, కృష్ణా జిల్లా శాఖ ఆద్వర్యంలో ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి పివి జె.రామారావుకి వినతిపత్రం అందజేశారు. పూటకొక ఉత్తర్వులతో పిఎస్ హెచ్‌ఎంల కౌన్సిలింగ్ విషయమై విద్యాశాఖ అధికారులు గందరగోళ పరుస్తున్నారని, ఎవరిని పిఎస్ హెచ్‌ఎం పోస్టులకు అప్లై చేసుకోమని బలవంతం చేయరాదని, అలా చేస్తే పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం డి షౌకత్ హుస్సేన్, బి కనకారావు, జిల్లా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె రంగనాద్, ఎం సత్యనారాయణ, కె జీవేంద్రరావు,ఓ వెంకట నాగేంద్రం, వి వి ఎస్ సుబ్రహ్మణ్యం, సిహెచ్ జోసెఫ్, ఎం పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : ఉమ్మడి కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సెలక్షన్ ఆదివారం ఆంధ్ర లయోలా కాలేజీ ఇండోర్ స్టేడి యంలో జరిగాయి. దాదాపుగా ఒక 350 మంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు, టైక్వాండో కోచులు, పాల్గొన్నారు అండర్ 11, అండర్ 14, అండర్ 17, అండర్ 18, అండర్ 21 సీనియర్ విభాగంలో వివిధ కేటగిరీల్లో క్రీడాకారులు తలపడ్డారు. గన్నవరం ప్రాంతానికి చెందిన అక్క తమ్ముళ్లు సిల్వర్ బ్రాంచ్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయి తైక్వాండ పోటీలకు ఎంపికయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మానికొండ సాయి సత్య చిన్మయి అండర్ 17 విభాగంలో 65 ం వెయిట్ విభాగంలో కాంస్య పథకం సాధించింది. అలాగే మానికొండ సాయి ప్రశాంత్ స్థానిక శ్రీ మల్లికార్జున స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు. అండర్ 14 విభాగంలో సిల్వర్ పథకం కైవసం చేసుకున్నారని జిల్లా టైక్వాండ కోచ్ పి గౌరీ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు వీరు ఇరువురు అక్క తమ్ముడు కావడం విశేషం. గత సంవత్సరం 2024 నవంబర్లో రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచి జాతీయస్థాయి పోటీలు జమ్మూ కాశ్మీర్ వెళ్లారు. వీరిని పలువురు అభినందించారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరుగుతాయని గౌరీ శంకర్ తెలిపారు.

పోటీలకు ఎంపికైన అక్కతమ్ముడు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం టౌన్ హాల్ వెనక రోడ్డులో గల మహాత్మ జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు స్వర్గీయ పెనుబోతు వెంకటేశ్వరరావు స్మారక రెగ్యులర్ వైద్య శిబిరంలో డాక్టర్ రామ శాస్త్రులు, సతీష్ చంద్రారెడ్డి, వరప్రసాద్, ఇతర సాంకేతిక సిబ్బంది పాల్గొని 250 మంది రోగులను పరీక్షించి వారి ఆరోగ్య అవసరాలకు తగ్గట్లుగా మరో రెండు నెలలకు సరిపడా మందులను అందించారు. రక్తపోటు, మధుమేహం, ఫిట్స్ సంబంధించిన మూర్చ వ్యాధులు, పక్షవాతం తో బాధపడే రోగులకు ఈ శిబిరం అపర సంజీవనిలా ఆదుకుంటుందని స్థానికులు చెబుతున్నారు. వానొచ్చిన వరదొచ్చినా ప్రతి రెండు నెలలకు వచ్చే మొదటి ఆదివారం ఇక్కడ వైద్య శిబిరం మాత్రం పక్కాగా నిర్వహిస్తారని, బయట నెలవారి ముందులకే వేలల్లో ఖర్చు పెట్టాల్సి వస్తుంటే ఇక్కడ మాత్రం కేవలం 200 రూపాయలకే రెండు నెలల సరిపడా మందులు ఇవ్వడం పట్ల వైద్య సహాయం పొందిన రోగులు సంతప్తిగా తిరిగి వెళ్తున్నారు. మళ్లీ వచ్చే ఆగస్టు నెల మూడో తేదీ ఆదివారం ఈ వైద్య శిబిరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో టీ విజయసారథి ఆదివారం తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా మండలంలో 2761 ఇల్లు మంజూరు కాగా మే 31 నాటికి 1095 ఇల్లు పూర్తి అయ్యాయని, ఇంకా 841 జిల్లా నిర్మాణం జరగాల్సి ఉందని తెలిపారు. ఈ పథకం మార్చితో 31 తో ముగిసింది. అయితే నిర్మాణం ప్రారంభించి వివిధ దశలో ఉన్న లబ్ధిదారులు నష్టపోతారని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అక్టోబర్ 31 వరకు పొడిగించారన్నారు. ఇంటి నిర్మాణం కోసం ఎస్సీ, బీసీ వారికి 50 వేల రూపాయలు, ఎస్టీ వారికి 75 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోని సచివాలయాల వద్ద నోటీస్ బోర్డులో లబ్ధిదారుల వివరాలను తెలియజేసినట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కొరకు హౌసింగ్ ఏఈ ఆలపాటి సురేంద్ర ను సంప్రదించాలని కోరారు.

డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణాజిల్లా ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా,ని ఆదివారం కష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, డిజిపి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలోని పంటపొలాలకు ఖరీఫ్ సీజన్లో సాగునీటి కొరత లేకుండా చూడాలని, కాలువ చివరి భూములకు సంవద్ధిగా సాగునీటిని అందించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ నీటి సంఘాల అధ్యక్షులు, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గడచిన 8 ఏళ్ల కాలంగా పూడికతీతకు నోచుకోని ఏలూరు కాలువ ఉంగుటూరు మేజర్ పూడికతీత పనులను బుద్ధవరంలో ఆదివారం ఉదయం యార్లగడ్డ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బాలవర్ధనరావు, డీసీ చైర్మన్ కొసరాజు రాము, వైస్ చైర్మన్ జాస్తి విజయభూషణ్ కుమార్, దాసరి శ్రీకష్ణ, టీడీపీ నాయకులు దయాల రాజేశ్వరావు, గొంది నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పింఛను అందజేత

ప్రజాశక్తి మొవ్వ : మొవ్వ మండలంలోని కాజ గ్రామానికి చెందిన దీర్ఘకాలిక రోగి, దివ్యాంగుల పెన్షన్ దారుడు యార్లగడ్డ లక్ష్మ య్య వైద్యం కోసం హైదరాబాదు వైద్యశాలలో చేరాడు. అతనికి నెలకి రూ.6000 చొప్పున రెండు నెలలకు 12000 రూపాయలు, అతని భార్య కనకదుర్గకు వద్ధాప్య పెన్షన్ రెండు నెలల పెన్షన్ 8000 రూపాయలు ఆదివారం కాజ-1 సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ టి సురేష్ హైదరాబాద్ వెళ్లి పెన్షన్ అందజేశారు. మొవ్వ ఎంపీడీవో జె.విమాదేవి, పంచాయతీ కార్యదర్శి ఎం.ఎన్. ఎస్. మూర్తి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు సహకారంతో ఈ పెన్షన్ నగదు లబ్ధిదారులకు అందజేశారు.

పాలనపై వైసిపి మాట్లాడటం హాస్యాస్పదం : బొబ్బా

మాట్లాడుతున బొబ్బా గోవర్ధన్

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగబద్ధ పాలన గురించి మాట్లాడడం హాస్యాస్పదంగానూ, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గాను ఉందని టిడిపి నియోజకవర్గ నాయకులు ఎన్నారై బొ బ్బా గోవర్ధన్ విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసి ప్రశ్నించే వారిని హింసలకు గురి చేసిన వైసిపి నేతలు రాజ్యాంగబద్ధ పాలన గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. వెన్నుపోటు దినం అంటూ వైసీపీ నేతలు ప్రజలను మోసగించేలా కొత్త డ్రామాలకు తెరతీస్తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఎంతోమంది తెలుగుదేశం నేతలను అక్రమంగా అరెస్టులు చేశారని, సాక్షాత్తు పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సైతం అక్రమంగా అరెస్టు చేసి తమ ఉన్మాదాన్ని ప్రదర్శించుకున్నారన్నారు. వ్యవస్థ లను నిర్వీర్యం చేసి దోపిడీలు కుంభకోణాలకు పాల్పడితే ప్రజలు ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చారని, ప్రజలు ఎన్నికను వెన్నుపోటు దినమని చెబుతున్నారంటే ఇంకా వారి మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని గోవర్ధన్ అన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

విజయవాడలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

నందిగామలో...

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ఆయా పోలీస్ స్టేషన్లలో పోలీసుల అధికారులు రౌడీషీటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్రైమ్ సస్పెక్ట్‌లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనకూడదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాల్లో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. **నందిగామ :** చెడు నడత కలిగి, వివిధ కేసుల్లో ఉండి ఎదుటివారిని ఇబ్బందులకు గురి చేస్తున్న వారికి పోలీసులు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు మాట్లాడుతూ నందిగామ టౌన్, మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని, అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ వైవిఎల్ నాయుడు, ఇతర సిబ్బంది కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ధ్వని కాలుష్య నివారణపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు ఆదివారం ఎంబిఎం జడ్‌పి గర్ల్స్ స్కూల్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎం.తులసి ధ్వని కాలుష్యంపై అవగాహన కల్పించారు. ధ్వని కాలుష్యానికి గురైతే వినికిడి సామర్థ్యం కోల్పోతారని వివరించారు. జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత

ప్రజాశక్తి - నందిగామ : అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పింఛన్ దారులకు సచివాలయ ఉద్యోగి ఎ.కృష్ణ ప్రసాద్ విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశారు. నందిగామ పట్టణం 16వ వార్డులో నివాసముంటున్న 89 ఏళ్ల ఎం.బంగారమ్మ నాలుగు రోజుల నుండి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో సచివాలయ ఉద్యోగి కృష్ణ ప్రసాద్‌తో పాటు ఆస్పత్రికి వెళ్లి పింఛను అందజేశారు.

ఆస్పత్రిలో వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న సచివాలయ ఉద్యోగి ఎ.కృష్ణ ప్రసాద్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో ఆదివారం కాకాని వెంకటరత్నం కళాశాల నందిగామ 1997 - 2000 బీఎస్సీ - ఎంపిసి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా కళాశాల పూర్వ అధ్యాపకులు ప్రతాపరెడ్డి, స్వామి, శాంతిశ్రీ, సంగయ్య, వాసుదేవరావు, టి.కోటేశ్వరరావు, ఆంజనేయులు, గాంధీ, రజనీకాంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు. 25 వసంతాల సిల్వర్ జూబ్లీ వేడుకలు పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్వహించారు.

పచ్చిరొట్ట సాగుతో భూసారం పెరుగుదల

ప్రజాశక్తి - వత్సవాయి : ఖరీదు సీజన్ పంట సాగుకు ముందస్తుగా పొలంలో పచ్చిరొట్ట పెంచుకోవడం ద్వారా భూమిలో సారం పెరుగుతుందని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. పెనుగంచిప్రోలు మండలంలోని ముండ్లపాడులో రైతు సదస్సు నిర్వహించి పంటల సాగుపై అవగాహన కల్పించారు. వరి పత్తి మిరప కూరగాయలు పంటల సాగు వస్తున్న మార్పులను శాస్త్రవేత్తలు వివరించారు. డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుంటుపల్లి వాసు జగ్గయ్యపేట ఏడిఏ భవాని ఏవో రామసుబ్బారెడ్డి శాస్త్రవేత్తలు గోపాల స్వామి, బి.రాజా శేఖర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

సర్వర్ డౌన్

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో రేషన్ షాపులు తొలిరోజు ప్రారంభమైనప్పటికీ సర్వర్ డౌన్ కావడంతో పలు రేషన్ షాపులు వద్ద రేషన్ తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులు ఇక్కట్లు పడ్డారు.నందిగామ మండలంలో 42 రేషన్ షాపులు ఉన్నాయి. తొలిరోజు అన్ని రేషన్ షాపుల్లో బియ్యం కంపెనీ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆర్భాటంగా ప్రారంభించి వెళ్లారు. అనంతరం సర్వర్లు పనిచేయక రేషన్ తీసుకోవడానికి ప్రజలు క్యూ లైన్ లో నిలబడి ఇబ్బందులు పడటం జరిగింది. ఇప్పటివరకు ఇంటింటికి రేషన్ ఇస్తుంటే ఎలాంటి ఇబ్బందులు లేవని మళ్లీ పాత పద్ధతిలో రేషన్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

రేషన్ కోసం క్యూలైన్‌లో ఉన్న లబ్ధిదారులు

గ్రంథాలయాల్లో పుస్తక పఠనం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతోంది. ఆదివారం గ్రంథాలయాధికారి అల్లూరి రామచంద్రుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు డాన్స్ మాస్టర్ రాహుల్ కుమార్ డాన్స్‌లో మెళకువ నేర్పించారు. డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వరరావు క్రికెట్ బాల్ గీయటం నేర్పించారు. క్రాఫ్ట్ మాస్టర్ కనకరావు రంగు కాగితాలను కట్ చేయడం నేర్పించారు. విద్యార్థులు కొద్దిసేపు పుస్తక పఠనం చేశారు. అనంతరం మ్యూజికల్ చైర్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా ఆదివారం మొదటిగా గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ పొడుపు కథలు చదివించి విద్యార్థులకు వారికి తెలిసిన పొడుపు కథలు చెప్పించి మరికొన్ని కొత్త పొడుపు కథలు చెప్పారు. ఉపాధ్యాయులు వినోద్ బాబు స్వర్ణాంధ్ర 2047 విజన్ గురించి విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది జె శ్యామల, రమేష్, రాము పాల్గొన్నారు.

కంచికచర్ల గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

పేట మునిసిపల్ కమిషనర్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మునిసిపాలిటీ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ ఎం రామ్మోహన్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను పలువురు సన్మానించారు. పట్టణ సమీపంలోని బీ కన్వెన్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. 41 సంవత్సరాల పాటు నిబద్ధతతో, ప్రజల సంక్షేమం పట్ల పట్టుదలతో పనిచేసిన రామ్మోహన్ జగ్గయ్యపేట మునిసిపాలిటీలో రెండుసార్లు కమిషనర్‌గా సేవలందించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ జగ్గయ్యపేట మునిసిపాలిటీలో రెండుసార్లు పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఎవరినైనా పని విషయంలో నొప్పించి ఉంటే క్షమించాలని కోరారు. ఎంఎల్‌ఎ రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ మంచి మనుషుల్లో ఒకరైన రామ్మోహన్ పదవీ విరమణ బాధాకరమైన విషయమని అన్నారు. ఆయన సమక్షంలో మునిసిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, ఆర్.డి.రాజమండ్రి, జిల్లా అన్ని మునిసిపాలిటీల కమిషనర్లు, మునిసిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఒప్పందదారులు, వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రామ్మోహన్ దంపతులను సన్మానిస్తున్న అధికారులు, ఉద్యోగులు

రావూరికి ఘన సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : మాగల్లు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రావూరి స్వామి సేవలు పలువురు వక్తలు కొనియాడారు. రావూరి స్వామి, శైలజ దంపతులను సన్మానించారు. పిఆర్‌టియు మాజీ అధ్యక్షులు గడ్డం నారాయణరావు, జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జానీ నందిగామ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మార్కపూడి ప్రభాకర్‌రావు, పటాపంచల రామారావు చందర్లపాడు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిన్నెర రవికుమార్, గర్నెపూడి మొగిలేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటముక్కల సత్యనారాయణ, ఏపూరి సీత, జ్యోతి, రాధాకృష్ణమూర్తి, చార్లెస్ మెర్లో తదితరులు పాల్గొన్నారు.

రావూరి స్వామి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

స్టీల్ ఇండియా సంస్థల నూతన ఉత్పత్తులు ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా సంస్థలు ఆప్టిగల్ ప్రైమ్, ఆప్టిగల్ పినాకిల్ అనే రెండు, అధిక పనితీరు గల ఉత్పత్తులను దాని ప్రీమియం కలర్-కోటెడ్ స్టీల్ పోర్ట్‌ఫోలియో ఆప్టిగల్‌లో విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి ఎల్.కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో సంస్థ ప్రతినిధులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రారంభంతో, ఏయం/ఎన్ఎస్ కలర్-కోటెడ్ ఉక్కు విభాగంలో తన స్థానాన్ని మరింత బలపరిచిందన్నారు. అత్యాధునిక విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, రహదారులు, భారీ భవన నిర్మాణ ప్రాజెక్టులకు అనుగుణంగా, సంస్థ దేశంలో తొలిసారిగా యూరోపియన్ ప్రమాణాలకు అనుగుణంగా అత్యుత్తమ తుప్పు నిరోధకత కలిగిన ప్రత్యేక ఉక్కును ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇప్పటివరకు మార్కెట్లో అందుబాటులో లేని సి4 గ్రేడ్ హై-ఎండ్ స్టీల్ ఉత్పత్తులను కూడా పరిచయం చేసినట్లు తెలిపారు.

విద్యార్థుల వికాసానికి ఎన్ఐఎఎ వినూత్న కార్యక్రమం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) 2020 మార్గదర్శకత్వంలో విద్యా వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని నెక్స్ట్ వేవ్, ఎన్ఐఎటి సిఇఒ రాహుల్ అత్తులూరి అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. యుజిసి, ఎఐసిటిఇ సంస్థలు విద్యను నైపుణ్యానికి పెద్దపీట వేసేలా మార్చేందుకు ఎంతగానో కృషి చేస్తూ అనేక చర్యలు తీసుకుంటున్నాయన్నారు. భాగస్వామ్య మోడల్‌ను పలు యూజీసీ అప్రూవ్డ్ యూనివర్సిటీలు అమలు పరుస్తున్నా యన్నారు. విద్యార్థులకు చక్కటి కెరియర్ ఫలితాలు తీసుకువచ్చేలా యూనివర్సిటీలను బలపరచడమే ఈ భాగస్వామ్యం లక్ష్యమని తెలిపారు.

వైసిపి జిల్లా యువజన విభాగం నియామకం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వైసిపి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన బజారు సాయి, జగ్గయ్యపేట మండల యువజన విభాగం అధ్యక్షులుగా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామానికి చెందిన మాజీ యంపిటిసి సభ్యులు సయ్యద్ షాబుద్దీన్ నియమితులయ్యారు.

పిఎన్ఆర్ సంస్థ అధినేతకు నివాళి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని చిల్లకల్లు రోడ్డులో శుభమస్తు కళ్యాణమండపంలో ఆదివారం పిఎన్ఆర్ సంస్థ అధినేత పర్వతనేని రత్నకుమార్ దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని రత్న కుమార్ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు.

'విక్కుర్తి 'ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలం పరిధి లోని లింగారెడ్డి పాలెం గ్రామ పంచా యతీ శివారు జరుగు వానిపాలెం గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజ నేయ స్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ప్రము ఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు, విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. జరుగువానిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో జూన్ 2వ తేదీ సోమవారం ఉదయం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారు. విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో నిర్వాహకులతో కలిసి విక్కుర్తి పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు విక్కుర్తి శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకష్ణ, జరుగు శేషగిరి, జరుగు ఆంజనేయులు, దాసరి పవన్, జరుగు నాగబాబు పాల్గొన్నారు.

పోలీసు కేసులపై బహిరంగ చర్చకు సిద్ధం : యార్లగడ్డ సవాల్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే అయిన ఈ సంవత్సర కాలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలపై ఒక్క అక్రమ కేసు కూడా పెట్టలేదని ప్రభుత్వ విఫ్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. ఆదివారం ఉదయం గన్నవరం చెంచుల కాలనీలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతో కలిసి రేషన్ దుకాణంలో నిత్యావసర సరుకులు పంపిణీని యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గన్నవరంలో అక్రమ కేసులు పెడుతున్నామంటూ వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని యార్లగడ్డ ఖండించారు. గన్నవరం నియోజకవర్గ అభివద్దే ధ్యేయంగా తన పని చేస్తున్నానని పునరుద్ఘాటించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల మాట్లాడుతూ ప్రజలను వేధించిన అధికారులు, నాయకుల పైనే రెడ్ బుక్ ప్రకారం చర్యలు తీసుకుంటామని, అమాయకులపై కాదని స్పష్టం చేశారు. టిడిపి నాయకులు దొంతు చిన్న, దయాల రాజేశ్వరరావు, ఆరుమళ్ల కష్ణారెడ్డి, జాస్తి శ్రీధర్, పడమట రంగారావు, యనమదల సతీష్, తాసిల్దార్ శివరావు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : యువత క్రీడల్లో రాణించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. ఆదివారం మండల పరిధిలోని మోదమూడి గ్రామంలో మోదుమూడి ప్రీమియర్ లీగ్ సీజన్ 2(ఎంపియల్) రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ యువత ప్రతినిత్యం క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యం మానసిక వికాసాన్ని పొందవచ్చని అన్నారు. 15 రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి సాధించే విజేత జట్టుకు విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత అశ్వరావు పాలెం గ్రామ సర్పంచ్ రూమ్ 30 వేల రూపాయలు,, ద్వితీయ బహుమతి సాధించిన జట్టుకు అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు రూ. 20, వేలు మూడవ బహుమతి సాధించిన జట్టుకు బోదుమూడి జనసేన పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు బచ్చు వెంకటనారాయణ రూ పదివేలు, నాలుగో బహుమతి సాధించిన జట్టుకు అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కష్ణకుమారి 5000 బహుమతిగా అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఎఎంసి చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, జనసేన గ్రామ కన్వీనర్ బచ్చు వెంకటనారాయణ, సర్పంచ్ పండ్రాజు లంకమ్మ ప్రసాద్, తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు

పోటీలను ప్రారంభిస్తున్న బుద్ధప్రసాద్

పలువురు ప్రధానోపాధ్యాయులు బాధ్యతల స్వీకారం



నందివాడ మండలంలో...

ప్రజాశక్తి-మొవ్వ: మువ్వ మండలంలో బదిలీలపై విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు ఆదివారం ఆయా పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టారు. మండలంలోని నిడుమోలు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్(బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్) ప్రధానోపాధ్యాయురాలు కాసాని అరుణ కు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పామర్తి శ్రీనివాసరావు బాధ్యతలు అప్పగించారు. కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్ ప్రధానోపా ధ్యాయురాలుగా అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, పెడసనగల్లు ప్రధానోపాధ్యాయులుగా వడ్డీ వెంకట సంజీవరావు, కోసూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా వి.సమా ధానరావు బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. అలాగే, మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయురాలుగా నిమ్మగడ్డ ఉమశ్రీ బాధ్యతలు చేపట్టారు.

వెన్ననపూడి హై స్కూల్ హెచ్‌ఎంగా మాధవ్ కుమార్ బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి- నందివాడ : మండలంలోని జడ్పీహెచ్ఎస్ వెన్ననపూడి హైస్కూల్ ప్రధానోపాధ్యా యులుగా ఎన్‌వై. మాధవకుమార్ నియమితులయ్యారు. గతంలో నందివాడ ఎంఈఓగా నాలుగు సంవత్సరాలు పని చేసి ఉమ్మడి కష్ణా జిల్లాలో ఉత్తమ ఎంఈఓ అవార్డ్ అందుకున్న మాధవ కుమార్ మళ్ళీ నందివాడ మండలంలో విదుల్లో చేరిన సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, పలువురు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ ప్రధానోపాధ్యాయినిగా ఎన్. రజిని కుమారి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన పద్మావతి దోసపాడు జడ్పీ హైస్కూల్ కు బదిలీ కాగా ఎన్ రజనీ కుమారి నూతన గా విధులు చేపట్టారు. ఆమెకు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

గుడ్లవల్లేరు మండలంలో...

'వెన్నుపోటు దినం'పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - పామర్రు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి ,పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక వైయస్సార్ సిపి కార్యాలయంలో ఈనెల 4వ తేదీన జరిగే 'వెన్నుపోటు దినం' పోస్టర్ను స్థానిక నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. పామర్రు మండల పరిషత్ అధ్యక్షులు దాసరి అశోక్ కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు,పామర్రు పంచాయతీ ఉప సర్పంచ్ దేవి రెడ్డి బాల వెంకటేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఆరుమళ్ళ చిన్న తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయనందున ఇందుకు నిరసనగా ఈ నెల నాలుగో తేదీన చేపట్టబోయే వెన్నుపోటు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి కోఆర్డినేటర్ సింహాద్రి రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ చంద్రబాబు వెన్నుపోటు పొడుస్తున్నారని చెప్పారు.జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, యువజన విభాగం రాష్ట్ర ప్రచార కమిటీ సహాయ కార్యదర్శి గాజుల జయగోపాల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : వెన్నుపోటు దినోత్స వ పోస్టరును పెనమలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి ఆదివారం ఆవిష్కరించారు. కంకిపాడు జెడ్పిటిసి బాకీ బాబు, ఉయ్యూరు మండల పార్టీ అధ్యక్షులు దాసే రవి, ఉయ్యూరు టౌన్ పార్టీ అధ్యక్షులు అబు కాలమ్, కంకిపాడు మండల పార్టీ అధ్యక్షులు మాదు శ్రీహరి రాణి, పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వారావు పాల్గొన్నారు.

అవనిగడ్డలో..

కంకిపాడులో..

సీనియర్ కార్పొరేటర్ శిష్టారామలింగమూర్తి మృతి

- మూడుసార్లు కార్పొరేటర్‌గా పనిచేసిన రామలింగమూర్తి
- పలువురు సంతాపం

ప్రజాశక్తి-విజయవాడ : వయోభారంతో పాటు అనారోగ్య కారణాల వలన శనివారం మృతి చెందిన సీనియర్ కార్పొరేటర్ శిష్టా రామలింగమూర్తి (76) మృతికి ఆయా రాజకీయ పార్టీల నేతలు , పలువురు కార్పొరేటర్లు సంతాపం తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్, ఇతర నాయకులు రామలింగమూర్తికి సంతాపం తెలిపారు. ఆయన మృతదేహంపై పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్ వల్లూరి ఎన్‌డిఎస్ సత్యనారాయణమూర్తి, వైసిపి రాష్ట్ర నాయకులు పి గౌతంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తమ్ముడు మల్లాది రాజేంద్ర తదతరులు రామలింగ్ మూర్తి సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు. ఆదివారం కృష్ణలంక స్వర్గపురిలో రామలింగమూర్తి అంత్యక్రియలు జరిగాయి. ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. సత్యనారాయణపురంలోని తిరుమలరావు వీధిలో నివాసముంటున్న రామలింగమూర్తి మూడు సార్లు కార్పొరేటర్‌గా పని చేశారు. కార్పొరేషన్ ఎర్పడిన తొలి నాళ్లలో జరిగిన (1981-86) ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి రామలింగమూర్తి గెలుపొందారు. ఆతరువాత 1995-2000, 2005-10 మధ్యలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఈ సందర్భంగా బాబూరావు, కాశీనాద్ మాట్లాడుతూ...నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాల అజెండాపై అర్ధవంతంగా చర్చ జరగడంలో, నగరాభివృద్ధికి పలు విలువైన సూచనలు, సలహాలివ్వడంలో శిష్టా రామలింగమూర్తి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. కౌన్సిల్‌లో ప్రతి ఒక్కరితో కలిసిపోయే స్నేహశీలి అని, అందరినీ గౌరవించే వారన్నారు. చివరి వరకు నీతి, నిజాయితీగా ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే సుబ్బారాజు, రామలింగమూర్తి ఎకెటిపి స్కూల్‌లో చదువుకున్నారని, ఇద్దరూ ఒక క్లాస్‌మేట్స్ అని వారు గుర్తు చేశారు.

నేడు అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 2వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీరిస్తామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తార న్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. చిట్టీనగర్‌లోని సర్కిల్-1 కార్యాలయంలో కమిషనర్ ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తారని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయాల్లో ఉదయం పది నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులను అందజేయవచ్చని తెలిపారు.

ప్రపంచ పాల దినోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రతి ముగ్గురు ఒకరు పాలను పానీయంగా వినియోగిస్తున్నార నీ గోద్రెజ్ జెర్సీ సిఇఒ భూపేంద్ర సూరి అన్నారు. ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా, గోద్రేజ్ జెర్సీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలు ఆరోగ్యానికి మంచిదన్నారు. భారతీయ వినియోగదారుల ప్రాధాన్యతల గురించి 'బాటమ్స్ అప్ ఇండియా సేస్ చీర్స్ టు మిల్క్' అనే నివేదిక విడుదల చేసిందన్నారు. దీని ప్రకారం ప్రతి ముగ్గురు భారతీయులలో ఒకరు పాలను పానీ యంగా వినియోగిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన వినియోగదారుల్లో 28 శాతం మంది పాలను పానీయంగా ఇష్ట పడుతున్నారని అధ్యయనం వెల్లడిస్తుందన్నారు.

వి-గార్డ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఉపకరణాల రంగంలో అగ్రగామిగా ఉన్న వి-గార్డ్ ఇండస్ట్రీస్ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్‌ఆర్)గా సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు సంస్థ నిర్వాహకులు డాక్టర్ రీనా మిషన్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1.23 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులు చేపట్టిందని తెలిపారు. ప్రధానంగా విజయవాడలోని ప్రభుత్వ దంతవైద్య కళాశాల ఆస్పత్రిలో గల ప్రోస్థోడాంటిక్స్ విభాగానికి ప్రత్యేకమైన పరికరాలు అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వాస్పత్రుల సపోర్ట్ ప్రాజెక్టును వి-గార్డ్ చేపట్టిందని తెలిపారు. తద్వారా అన్ని ప్రాంతాల్లోనూ అందరికీ వైద్యసేవలు అందాలన్న తన నిబద్ధతను మరింత బలోపేతం చేసిందని చెప్పారు. విద్య, వైద్యం తదితర రంగాలపై ప్రధానంగా దృష్టిపెట్టి రెండు రాష్ట్రాల్లో కొన్నివేల మంది జీవితాలు బాగుచేయడమే లక్ష్యంగా కంపెనీ ఈ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల కోసం ఒక ప్రత్యేక కార్యక్రమం కూడా వి-గార్డ్ ఆధ్వర్యంలో చేపట్టారని తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని వెల్వడం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపియడం జరుగుతుందని గణపవరం విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్.రామ్మోహన్ రావు తెలిపారు. వినియోగదారులందరూ సహకరించాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇబ్రహీంపట్నం : విద్యుత్ మరమ్మతుల నిమిత్తం నేడు ఉదయం 8:00 నుండి 12 గంటల వరకు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డు పంచాయతీ ఆఫీసు రోడ్, వంగవీటి బజార్ కుమ్మరి బజార్ కిల్లారోడ్డు, డౌన్ మార్కెట్ ఏరియా మొత్తం వినాయకుడి గుడి దగ్గర, లలిత నగర్, కాంతారావు మార్కెట్, ఆరు పంపుల సెంటర్, పోస్ట్ ఆఫీస్ రోడ్ ఏరియాలో కరెంటు ఉండదని, కొండపల్లి విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ కొండపల్లి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని అందరూ గమనంలో ఉంచుకోవాలని తెలిపారు.

కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్యూర్ విజన్ నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం ఎన్‌డిఎ కార్యాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో ప్యూర్ విజన్ కంటి ఆస్పత్రి వైద్య బృందం నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 120 మందికి నేత్ర పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కంటి చూపు మందగించిన వారికి కళ్లద్దాలను తక్కువ ధరకే అందజేసినట్లు ప్యూర్ విజన్ మార్కెటింగ్ ఆఫీసర్ స్వరాజ్యరావు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ రాయపూడి అనిల్, ప్యూర్ విజన్ సిబ్బంది శివ, బాలాజీ, శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం సభ్యులు ఎన్.సీతారామయ్య, రామాంజనేయులు, వెంకట్, రాము, నరేంద్ర,పాల్గొన్నారు.

సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పోజర్ విజిట్

విజయవాడ : అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు ఆధ్వర్యంలో అగస్త్య సైన్స్ ఎక్స్‌పోజర్ విజిట్ మూడు రోజుల పాటు నిర్వహించారు. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తరఫున జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ మైనం హుస్సేన్ పాల్గొన్నట్లు తెపారు. అగస్త్య ఫౌండేషన్ వారు సైన్స్, ప్రత్యేకంగా ఆర్ట్స్ లాబ్‌లను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవసరమైన పరికరాలను, విద్యాబోధన సైన్స్ ఏవిధంగా ఉండాలి అనే మెళకువలను తెలిపినట్టుగా వివరించారు. ఈ కార్యక్రమం ఈ నెల 29, 30, 31 తేదీల్లో నిర్వహించినట్లు వివరించారు. అగస్త్య ఫౌండేషన్ వారు అనేక కార్యక్రమాలను విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవసరమై శిక్ష రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులను ఎక్స్పోజర్ విజిట్ పేరుతో అగస్త్య ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్కి హాజరయ్యేలా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగస్త్య వారు విద్యార్థులకు సులభతరంలో విద్య బోధన భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రము, గణితముకు సంబంధించి, ఇన్నోవేషన్‌కి సంబంధించినటువంటి ల్యాబ్లు వాటి ఆవిష్కరణలు వివరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన ప్రయోగశాలలో భౌతిక, రసాయన, జీవ, గణితానికి సంబంధించిన లాబ్స్ ను ఏర్పాటు చేయడము వాటిలో ప్రయోగాలను నిర్మించుటము కొత్త కొత్త పరికరాల సంబంధించిన ఆ నూతన ఆవిష్కరణలు ఆర్ట్స్ కు సంబంధించి ముఖ్యంగా ఇక్కడ ఉన్న ల్యాబ్ అద్భుతంగా ఉందని జిల్లా సైన్స్ అధికారి వివరించారు. ఆంధ్ర రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి 30 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు జిల్లా సైన్స్ అధికారి వివరించారు. ఆంధ్ర రాష్ట్ర సమగ్ర శిక్ష, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల సైన్స్ ఉపాధ్యాయులకు సైన్స్ ఎక్స్‌పోజర్ విజిట్ -2025ను ఏర్పాటు చేశారు.

సైన్స్ ఎక్స్‌పోజర్ విజిట్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు

కంటి కేన్సర్‌పై అవగాహనకు వైటథాన్ రన్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రపంచ రెటినో బ్లాస్టోమా అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని విజయవాడలోని ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్‌విపిఇఐ) ఆధ్వర్యంలో స్థానిక బిఆర్‌టిఎస్ రోడ్డులో రెటినోబ్లాస్టోమాపైన అవగాహన కల్పించే 'వైటథాన్' పరుగు (రన్) కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. రెటినోబ్లాస్టోమా వైటథాన్ పరుగును ఆదివారం ఉదయం 6.00 గంటలకు సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు పరుచూరి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ అవగాహన ర్యాలీలో భాగమవడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు రెటినోబ్లాస్టోమా వ్యాధి పట్ల చక్కని అవగాహన పొందటమే కాక తోటి వారితో ఆ విషయం పంచుకుని రెటినోబ్లాస్టోమా వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ప్రోత్సహించాలని అన్నారు. వైటథాన్ పరుగులో పాల్గొన్న ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల, కోడె వెంకటాద్రి చౌదరీ క్యాంపస్, విజయవాడ హెడ్ డాక్టర్ అనసూయ గంగూలీ మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యేకించి తల్లితండ్రులకు రెటినోబ్లాస్టోమా వ్యాధి లక్షణాలు గురించి తెలియచేయాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. తల్లితండ్రులు తమ పిల్లల కంటి లోపల తెల్లని ప్రతిబింబం గుర్తిస్తే వారు వెంటనే సరియైన నేత్ర వైద్యులను సంప్రదించాలన్నారు. రెటినోబ్లాస్టోమా అంటే ఒక కంటి కేన్సర్ అని దీనిని ముందుగా గుర్తించటం, చికిత్స అందించటం చాలా ముఖ్యమన్నారు. సరియైన సమయంలో స్పందిస్తే పిల్లల జీవితం, కనుదృష్టిని కాపాడవచ్చని ఆమె వివరించారు.

దుర్గమ్మ స్మార్త వేద పాఠశాల ప్రవేశాలు ఆరంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగర శివారు పోరంకి గ్రామంలో గల శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం స్మార్త వేద పాఠశాల ఈనెల 5 నుండి పునః ప్రారంభం అవుతుందని, విద్యాభ్యాసం కొరకు విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో ప్రవేశ దరఖాస్తులు పొందొచ్చని ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె.శీనానాయక్ ఆదివారం ప్రకటించారు. సమాజ వికాసానికి తోడ్పడే వేదవిద్య అభ్యున్నతికు, విద్యార్థులకు మెరుగైన భవిష్యత్ కల్పించడానికి దేవస్థానం కట్టుబడి ఉందని, వేద విద్యార్థులకు మరింతగా ప్రోత్సాహం అందిస్తామని కార్యనిర్వహణాధికారి శీనానాయక్ పేర్కొన్నారు.

ఏడేళ్లైనా అందని నష్టపరిహారం

ప్రజాశక్తి - మైలవరం : అదొక మారుమూల పల్లెటూరు గ్రామం. గ్రామంలో ప్రజలు అందరూ కాయకష్టం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఎక్కువ శాతం వ్యవసాయం మీదే ఆధారపడి ఉన్నారు. వారు ఎలాంటి కల్మషం లేని మనుషులు. అభివృద్ధికి సహకరించాలని అధికారులు నాయకులు, కోరడంతో నివాసం ఉంటున్న గూడును సైతం లెక్కచేయకుండా ఎలాంటి హామీలు పొందకుండా గూడును సైతం త్యాగం చేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఏడేళ్లు కావస్తున్నా నష్టపరిహారం అందలేదు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా ఓట్ల కోసం మేము అధికారంలోకి వస్తే మీ సమస్య పరిష్కారం చేస్తామని హామీలు ఇస్తున్నారు తప్ప గెలిచిన తర్వాత వారి మొహం కూడా చూడటం లేదు. మాజీ మంత్రి దేవినేని ఉమా, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు లు గెలిస్తే మీ సమస్య పరిష్కారం చేస్తానని అనేకసార్లు హామీలు ఇచ్చారు. కాళ్లు అరిగేలా వారి చుట్టూ తిరిగారు. వారు మాత్రం కనికరించలేదు. వారి హామీలు నీటి మూటలు గానే మిగిలాయి. అభివృద్ధికి సహకరిస్తే తమపై ఇంత నిర్లక్ష్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ బాబు మమ్మల్ని కరుణించండి, మాకు న్యాయం చేయండి అంటూ ఒకరు కాదు ఇద్దరు కాదు వందమందికి పైగానే ఎదురుచూస్తున్నామని ఆదివారం ఫ్లెక్సీని ప్రదర్శించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని చంద్రాల గ్రామంలో ఇల్లు కోల్పోయిన బాధితులు రహదారికి ఇరువైపులా ఫ్లెక్సీ బ్యానర్లు ప్రదర్శించి వినూత్న నిరసన తెలిపారు.

రహదారి విస్తరణలో....

2016-17 సంవత్సరాలలో మైలవరం నుండి నూజివీడు రోడ్డు విస్తరణలో భాగంగా వెల్వడం, చంద్రాల గ్రామాలకు చెందిన సుమారు 120 మంది తమ నివాస స్థలాలను కోల్పోయారు. నిర్వాసితులకు అందజేయవలసిన నష్టపరిహారం ఏడేళ్లు దాటినా అందలేదు. అప్పటి మంత్రి దేవినేని ఉమా,అటు తర్వాత గెలిచిన వసంత కష్ణ ప్రసాదు, అప్పటి కలెక్టర్ ఢిల్లీ రావులనుకలిసి సమస్యను అనేకసార్లు విన్నవించారు. అయినా ఫలితం లేదు. రెండు గ్రామాల్లోని మలుపుల వద్ద ఎలాంటి హామీ ఇవ్వకపోయినా ఇళ్ల తొలగింపునకు సహకరిస్తే నేటికి పైసా పరిహారం రాలేదంటున్నారు. గెలిచిన ప్రజాప్రతినిధులు చూద్దాం చేద్దాం అంటూ గెలిచిన తర్వాత మొఖం చాటేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చంద్రాల గ్రామంలో రహదారి ఇరువైపులా మాకు న్యాయం చేయండి లోకేష్ బాబు అంటూ ఫ్లెక్సీని ప్రదర్శించి నిరసన తెలుపుతున్న బాధితులు

తమకు జరిగిన అన్యాయంపై అడుగుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని మంత్రి లోకేష్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లాలని ఉద్దేశంతోనే ఫ్లెక్సీలను ప్రదర్శించామని అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బాధితులకు నష్టపరిహారం వీలైనంత త్వరగా అందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మాకు న్యాయం చేయండి. చంద్రాల గ్రామం, ఈడే శివప్రసాద్.

'ఎలాంటి హామీలు లేకుండా అభివృద్ధి పేరుతో రెండు ఇళ్ళను కోల్పోయాను. నష్ట పరిహారం ఇస్తామని చెప్పున్నారు తప్ప ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రాలేదు. ప్రభుత్వం వారు ఆదుకుంటే మరొక ఇల్లు కట్టుకుందామని ఎదురుచూస్తున్నాను. అధికారులు నాయకులు స్పందించాలి'

వెంటనే నష్టపరిహారం ఇవ్వాలి : సిహెచ్ సుధాకర్.. సిపిఎం మండల కార్యదర్శి

'2016 సంవత్సరంలో ఇళ్ల స్థలాలు, ఇల్లు కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలి. లేని పక్షంలో బాధితుల తరపున ఆందోళన చేస్తాం. నాయకులు ప్రజాప్రతినిధులు కబుర్లు చెబుతున్నారు. కానీ సమస్యను పరిష్కరించడం లేదు. అధికారులు స్పందించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలి'

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.